క్లుప్తంగా

విజయసాయిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఎంపీ విజయసాయిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

చినగంజాం: రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయిరెడ్డిని శుక్రవారం పర్చూరు నాయకులు తాడేపల్లిలోని ఆయన నివాస గృహంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పుట్టిన రోజు కావడంతో ఆయనకు జీడిపప్పు దండను వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇంకొల్లు మాజీ జెడ్పీటీసీ భవనం శ్రీనివాసరెడ్డి, చినగంజాం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, కుర్రి బాపిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు. అదేవిధంగా రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరు కనకరావు మాదిగ జన్మదినం పురస్కరించుకొని శాలువా కప్పి సత్కరించారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈవో

బల్లికురవ: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు పొందవచ్చని ఎంఈవో కె. రమేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చెన్నుపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కె. రాణి. ఎస్ శ్రీసరిత, ఎస్‌కె నీలోఫర్, వై సుబ్బారావు, డీ చంద్రశేఖర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈ శివపార్వతి, హరిబాబు, పాఠశాల హెచ్ఎం టి. రవిసాగర్ ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, కృష్ణయ్య, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.





అడివిదిపాలెం ఎంపీపీ పాఠశాల ముఖద్వారం



టీవీలో పాఠ్యాంశాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

సర్కారీ బడులు చరిత్రకు అడుగులు

- చిన్నారుల మనసు దోచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు
- కార్పొరేట్‌కు దీటుగా మౌలిక వసతులు, అత్యాధునిక టెక్నాలజీ
- ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలు, తల్లిదండ్రుల అడుగులు

చినగంజాం: 'మనం పిల్లలకు ఆస్తిని ఇస్తున్నామంటే అది చదువే.. చదువే పేదరికానికి మందు. మన పిల్లలు కూడా పోటీ పరీక్షల్లో కార్పొరేట్ పాఠశాలలకు మించి రాణించాలి.. అందుకు మీ పిల్లలను నేను చదివిస్తాను, మీ అందరికీ ఈ జగన్‌మామ అండగా ఉంటాను ' అని పలు సభల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డి చెప్తుంటారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సరికొత్త హంగులతో రూపుదిద్దుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలను మార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది. ఈ నాలుగేళ్లలో విద్యావ్యవస్థలో 'మనబడి, నాడు-నేడు'తో సమూల మార్పులు తీసుకువచ్చింది. నియోజకవర్గంలో మొదటి విడత 91 పాఠశాలలు ఎంపిక చేసి రూ 16.24 కోట్లు, రెండో విడత 91 పాఠశాలలు ఎంపిక చేసి రూ 26.89 కోట్లు నిధులు మంజూరు చేసి విడుదల చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలకు రూ 43.13 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో పాటు ఆయా పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులకు అభివృద్ధి పనులు అప్పగించడంతో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పనులు పర్యవేక్షించారు. చాలా పాఠశాలల్లో అడ్మిషన్లు ఫుల్ అని బోర్డులు పెడుతుంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంత బాగుపడుతున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు.

9 రకాల సదుపాయాలు..

1. రన్నింగ్ వాటర్‌తో మరుగుదొడ్లు
2. మంచినీటి సదుపాయం
3. పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మతులు
4. విద్యుత్ సదుపాయం (ఫ్యాన్‌లు, ట్యూబ్ లైట్‌లు)
5. విద్యార్థులకు, సిబ్బందికి ఫర్నీచర్
6. గ్రీన్ బోర్డులు
7. పాఠశాల ఆవరణలో అందంగా పెయింటింగ్‌లు
8. ఇంగ్లిషు ల్యాబ్‌లు
9. ప్రహరీలు

నియోజకవర్గంలో నాడు-నేడు ఫేజ్ 1, 2 లో ఎంపికైన పాఠశాలలు, విడుదలైన నిధులు

మండలం	పాఠశాలలు (ఫేజ్-1)	విడుదలైన నిధులు	ఫేజ్-2	విడుదలైన నిధులు
మార్టూరు	20	రూ 4.34 కోట్లు	23	రూ 6.48 కోట్లు
కారంచేడు	11	రూ 1.55 కోట్లు	11	రూ 3.66 కోట్లు
ఇంకొల్లు	14	రూ 2.55 కోట్లు	9	రూ 2.93 కోట్లు
చినగంజాం	13	రూ 4.39 కోట్లు	23	రూ 9.37 కోట్లు
యద్దనపూడి	13	రూ 2.07 కోట్లు	15	రూ 3.40 కోట్లు
పర్చూరు	20	రూ 1.34 కోట్లు	10	రూ 1.05 కోట్లు



బడికి వెళ్లేందుకు మాకెంతో ఇష్టం..

ఈఫొటోలో నవ్వుతూ కనబడుతున్న కవలల పేర్లు గునివిని హర్షిణి, హరిణి. మా బడి ఇప్పుడు ఎంతో అందంగా ఉంది. బడికి వెళితే కూర్చొనేందుకు చక్కగా బల్లలు, రంగురంగుల బొమ్మలతో పుస్తకాలు, టీవీలో ఆటలు, పాటలు, పాఠాలు నేర్పించడం, ఆటలు ఆడించడం, మాతో బొమ్మలు చేయించడం, మాతో పాటలు పాడించడం, డ్యాన్స్ చేయించడం చేస్తున్నారు. మా ఇంట్లో మా అమ్మనాన్న కూడా బడికి వెళ్లండి అని అనక ముందే మేమే వచ్చేస్తున్నాం. జగన్ మామయ్యకు థాంక్స్..

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమయ్యాయి..



ఎంతో మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూల్‌లో మానేసి ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చి చేరుతున్నారు. గతంలో పాఠ్య పుస్తకాలు సకాలంలో విద్యార్థులకు అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాల పునః ప్రారంభం నాటికే పుస్తకాలతో పాటు, యూనిఫాం, బ్యాగు, షూస్, సాక్స్‌లు అందుతున్నాయి. దాంతోపాటు జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం అందిస్తున్నాం. డ్రాపౌట్స్ తగ్గి ఎక్కువ మంది విద్యార్థులు బడులకు హాజరవుతున్నారు.

– డీ రత్నకుమారి, హెచ్ఎం, జెడ్పీ ఉన్నత పాఠశాల, చినగంజాం



విద్యార్థులు కోసం ఏర్పాటు చేసిన మూత్రశాల

ఎన్నడూ చూడని విధంగా పాఠశాలలు..



గతంలో ఎన్నడూ లేని, చూడని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి భారీగా నిధులు మంజూరు చేసి ప్రభుత్వ బడులను మార్చేశాడు. పాఠశాలలను అందంగా తీర్చి దిద్దారు. పిల్లలు కూడా ప్రభుత్వ బడులకు వెళ్తామంటూ మారాం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వ బడులు ఎంతో మెరుగనిపిస్తుంది.

– కే నాగరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, మున్నంవారిపాలెం

విద్యావ్యవస్థలో నాడు-నేడు ఓ విప్లవం



మనబడి నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు సమకూరాయి. విద్యకు సంబంధించి పాఠశాలల్లో ఉండాల్సిన మౌలిక వసతులు ఏర్పడ్డాయి. పాఠశాలల్లో ఎటువంటి కొరత లేకుండా విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి చెందుతుంది. గతంలో తల్లిదండ్రులు చదువుకు డబ్బు పెట్టేవారు, ప్రస్తుత ప్రభుత్వం బిడ్డ చదువుకోవడం ద్వారా తల్లిదండ్రుల ఖాతాలో నగదు జమ చేస్తోంది. అద్భుతమైన విద్యా విధానం ప్రస్తుతం అమలవుతోంది. పాఠశాలకు నిర్వాహణకు రూ.25 వేలు నుంచి రూ.70 వేల వరకు నిధులు మంజూరు వంటి కార్యక్రమాలతో విద్యావ్యవస్థ పూర్తిగా మారిపోయింది.

– ఎస్ కోటేశ్వరరావు, ఎంఈవో, చినగంజాం

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు శుక్రవారం ఒకటి, రెండు సచివాలయాల పరిధిలోని ఇళ్లను కృష్ణచైతన్య సందర్శించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అందుకే ప్రతి ఇంట్లో సంతోషాలు విరబూస్తున్నాయని చెప్పారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను పంచుతూ ముందుకు సాగారు. కార్యక్రమంలో సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ, స్థానిక నాయకులు, మండల పరిధిలోని పలు గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి..

అద్దంకి రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లాలో జగనన్న సురక్ష కార్యక్రమంపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చినహామీలను 99 శాతం నెరవేర్చారన్నారు. మిగిలిన ఒక్క శాతం కూడా అర్హులైన వారు. ఏకారణం చేతనైన అందకపోతే జగనన్న సురక్ష కార్యక్రమంలో పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేష్, కాకాని రాధాకృష్ణమూర్తి, పూనూరి నరేంద్ర, నర్రాకొండలు, కొల్లా భువనేశ్వరీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం

జే.పంగులూరు: మండల పరిధిలోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ ఖోఖో క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి సమక్షంలో క్రీడాకారులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అంతర్జాతీయ క్రీడాకారులు, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు ఖోఖో క్రీడా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. క్రీడా మైదానం విద్యుత్ కాంతులతో, దీపలతో అలంకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాయిణి వెంకటసుబ్బారావు, రావూరి రంగారావు, బాచిన రమారావు, కట్టా నాగేశ్వరావు, చిలుకూరి వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

తానా ఈ-బుక్ ప్రచురణకు పుస్తకం ఎంపిక

అద్దంకి: ఉత్తర అమెరికాలోని తెలుగు సంఘం తానా ప్రపంచ స్థాయిలో నిర్వహించిన పద్య గేయరచన పోటీలను నిర్వహించారు. వాటిలో పట్టణానికి చెందిన చెన్నుపాటి రామాంజనేయులు రచించిన 'వర్తమానం' పద్య కావ్యం ఈ ప్రచురణ చేసేందుకు ఎంపిక చేశారు. దీంతో ఆయనను పట్టణంలోని సాహితీ సంఘాల కవులు, సాహితీవేత్తలు అభినందనలు తెలియజేశారు. సమాచారం తానా నుంచి తనకు అందినట్లు రామాంజనేయులు వెల్లడించారు.

ఏపీలో ఉన్న సంక్షేమం దేశంలో ఎక్కడా లేదు



మాట్లాడుతున్న మండల కన్వీనర్ అప్పారావు

పర్చూరు (చినగంజాం): ఏపీలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని పర్చూరు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కఠారి అప్పారావు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక కారణాల వల్ల అర్హులై ఉండి పథకాలు అందని వారి కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో అందరికీ సంక్షేమ పథకాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేషా, ఇనగల్లు సర్పంచ్ నరిశెట్టి విపిన్‌బాబు, కొత్తపాలెం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు ముప్పాళ్ల రాఘవ, మల్లా శ్రీనివాసరావు, బాబు నాయక్, లంకా శివ, జంగా అనిల్, ఆకుల హేమంత్, కూరాకుల ఇస్సాక్, కొక్కిరాల చిన్ని, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీకి కంప్యూటర్లు వితరణ



మాట్లాడుతున్న రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్

చీరాల అర్బన్: రోటరీ క్లబ్ చీరాల ఆధ్వర్యంలో పట్టణంలోని వైపె ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో సైబరాబాద్ రోటరీ క్లబ్ ఆర్థిక సహకారంతో రూ.4.20 లక్షల విలువ గల 12 కంప్యూటర్లను శుక్రవారం అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా కంప్యూటర్లు అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఐ.బాబూరావు, బాలవెంకటేశ్వరరావు, టి.రాజశేఖరరెడ్డి, కాకుమాను వీరరాఘవయ్య, పోలుదాసు రామకృష్ణ, సుభాషిణి, ప్రిన్సిపాల్ రామకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, ప్రసాద్, రోటరీ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వేడుకగా రామస్వామి కల్యాణం

జే.పంగులూరు: మండల పరిధిలోని తూర్పు తక్కెళ్లపాడులో నూతనంగా కోదండరామస్వామి ఆలయం నూతనంగా నిర్మించారు. ఆలయంలో శుక్రవారం స్వామి వారి కల్యాణం నిర్వహించారు. కల్యాణానికి వంద మందికి పైగా దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వైద్య వృత్తిలో 42 ఏళ్లకు పైగా సేవచేసిన రావినూతల గ్రామానికి చెందిన డాక్టర్ హృదయనాథ్‌ని, నంద్యాల ప్రాంతానికి చెందిన మధుర వాగ్వసంత బిరుదాంకితులు దీవి హయగ్రీవాచార్యులను చిన్న అయ్యస్వామి వారు సన్మానించారు. స్వామి వారి కల్యాణం తిలకించేందుకు వేల సంఖ్యలు భక్తులు హాజరయ్యారు.



డాక్టర్ హృదయనాథ్‌ని సన్మానిస్తున్న చిన్న అయ్యస్వామి

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ



విద్యార్థినిలకు పంపిణీ చేసిన సైకిళ్లు

వేటపాలెం: రోటరీ క్లబ్ ఆఫ్ వేటపాలెం ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో గల రోటరీ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాయిని నాగేంద్రబాబు మాట్లాడుతూ క్లబ్ ద్వారా విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రొటేరియన్స్ పీ రవికుమార్, ప్రత్తి వెంకట సుబ్బారావు, కారంచేటి శివరామకృష్ణ, కొత్త వాసు, విశ్రాంత ఉపాధ్యాయుడు బీ మోహన్‌రావు, గొల్లపూడి సీతారం పాల్గొన్నారు.

రైతులకు ఈ-క్రాప్‌తో ప్రయోజనాలు

మేదరమెట్ల: కౌలు రైతులు కౌలు కార్డులను అందుకున్న వెంటనే ఈ ఏడాది సాగు చేస్తున్న పంట వివరాలను ఈ-క్రాప్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి పీ.శ్రీనివాసరావు అన్నారు. కొరిశపాడు మండలంలోని పీ.గుడిపాడు గ్రామంలో సీసీఆర్‌సీపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి కౌలు రైతూ ప్రభుత్వం అందించే అన్ని పథకాలకు అర్హుడవుతాడన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో ప్రభుత్వం అందించే లబ్ధి కౌలు రైతుకు అందుతుందని, అందుకోసం కౌలు రైతులు తప్పనిసరిగా కార్డులను పొందాలన్నారు.

వేటపాలెం: రాష్ట్రంలో ప్రభుత్వం కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపు నిస్తుందని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పందిళ్లపల్లి రైతు భరోసా కేంద్రంలో కౌలు రైతుల గుర్తింపు కార్డులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో ఐ కాశీవిశ్వనాథ్, వీఏఏ సీహెచ్ చెన్నయ్య, వీహెచ్ఏ సీహెచ్ రాజేష్‌కుమార్, వీఆర్వో మునీర్, కౌలు రైతులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషిచెయ్యాలి

అద్దంకి రూరల్: మండలాభివృద్ధికి కృషి చెయ్యాలని ఎంపీపీ అవిశెన జ్యోతి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీడీవో ఆర్ దేవసేన కుమారి అధ్యక్షత వహించారు. దీనిలో భాగంగా ఏవో కె. వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆర్‌బీకే కేంద్రాలతో రైతులకు ప్రభుత్వం వివిధ సేవలు అందిస్తుందన్నారు. ఎంఈవో, విద్యుత్‌శాఖ అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్‌ను నియంత్రించేందుకు చర్యలు

చినగంజాం: ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్‌ను నియంత్రించేందుకు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈవో ఎన్ కోటేశ్వరరావు సూచించారు. శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రం నందు మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని హెచ్ఎంలతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన డ్రాపౌట్స్ పిల్లలపై అవగాహన కల్పించారు. డ్రాపౌట్స్‌లో సిస్టం డ్రాపౌట్స్, స్కూల్ డ్రాపౌట్స్ అని రెండు రకాలు ఉంటారని వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో చినగంజాం, పెదగంజాం, కడవకుదురు, రాజుబంగారుపాలెం ఉన్నత పాఠశాలలకు చెందిన హెచ్ఎంలు డీ రత్నకుమారి, ఎం దేవదత్తం, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

చీరాల రూరల్: న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూదరాజు శశికిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక ఐఏఎల్ కార్యాలయంలో శశికిరణ్ అధ్యక్షతన న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శశికిరణ్ మాట్లాడారు. ఎంతో కాలంగా పరిష్కారం కోసం జూలై 4న రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కోర్టుల ముందు ఐఏఎల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు పి. బాబ్జి, ఉపాధ్యక్షుడు ఎంఎస్‌ఏ. ప్రసాద్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.